కథ

# అన్ రియల్ ఎస్టేటు

ఎన్.కె. రామారావు



సీతారాం నా ప్రాణ మిత్రుడు. చిన్నప్పటి నుంచీ డిగ్రీ దాకా కలిసే చదువుకున్నాం. నేను వుద్యోగం చూసుకున్నాను. వాడు వ్యవసాయం చేసుకుంటానని వాళ్ళూరు వెళ్లిపోయాడు. వాడిది బాగా భూ వసతి వున్న కుటుంబం. తల్లిదండ్రులకు వీడొక్కడే మగ సంతానం. ఈ మధ్య వాడూ నేనూ కలవక ఏకంగా అయిదేళ్ళ కాలం గడిచిపోయింది.

ఈ 2001సంత్సరంలో అకస్మాత్తుగా వూడిపడి నన్ను ఆశ్చర్యంలో ముంచుతాడనుకోలేదు. ''సంగతు లేమిట్రా సీతారాముడూ'' ఆప్యాయంగా అడిగాను. ''నేను ఆత్మహత్య చేసుకుందామని తిరుగులేని నిర్ణయం తీసుకున్నానురా నిన్నూ నీ పిల్లల్ని ఒక మారు చూసి నిర్ణయం అమలు పరుద్దామని ఆగాను'' తాపీగా చెప్పాడు. ''అదేమిట్రా నీ అంతటి ధైర్యశాలి లేడని మేం మా పిల్లలకు నీ కథలు చెప్పుకుంటుంటే నీ మానాన నీవేమో ఆత్మహత్య చేసుకుంటావా? మరీ నీ గురించి పిల్లలకు చెప్పిన కథలు అబద్ధమై పోవూ? ''ఏమిటి డాడీ మీరు చెప్పింది'' అని రేపు వాళ్ళు మా కాలరుచ్చుకుని అడిగితే ఏం చెప్పాలి. దానికి ముందు జవాబు చెప్పి నీ ఆత్మహత్యా కారణం వివరించు'' అన్నాను.

''నారు పోసినవాడే నీరు పొయ్యాలి. కథలు చెప్పిన వాడే కారణాలు చెప్పాలి. నేను ''ఆత్మహత్యీ'' కరించుకుంటాను. వీడికి మొదటి నుండి భాషలో ప్రయోగాలు చేయటం హాబీ.

''అదే ఎందుకు?''

వాడు విషాదంగా నవ్వి ''పత్తిరైతును కదరా మరి ఆత్మహత్య చేసుకోవద్దూ? ప్రశ్నించాడు.

''ఒరేయ్ ప్రశ్నకు ప్రశ్న సమాధానం కాదురా అయినా కాటన్ రైతువి కదా మరి పత్తి రైతంటావేమిటి?

''కాటన్-పత్తీ రెండూ ఒకటేరా నాయనా'' నాలుక్కర్చుకున్నాను. ఇంట్లో ఇంగ్లీషు మీడియం పిల్లల కలగలుపు భాషతో ఏది ఏమిటో తెలిసి చా(రా)వటం లేదు.

సీతారాం ధైర్యాన్ని గురించి ఒక చిన్న సంఘటన చెప్పితీరాలి. మా వూళ్ళో పద్మారెడ్డి అనేవాడు ఆ రోజుల్లోనే విపరీతంగా కండలు పెంచి దారిని పోయ్యేవాళ్లను పిలిచి గిల్లికజ్జా పెట్టుకుని చావబాదేవాడు. వాడి బాడీని ఇప్పటి భాషలో ''ట్వెల్వ్ ప్యాక్'' అనవచ్చేమో, వాడికి ఎదురు నిలబడి మాట్లాడగలిగేవాళ్ళు లేరు. వాడు బాటంట వస్తూంటే పక్కలకు ఒదిగి మరీ నమస్కారం చేయ్యాలి. లేకపోతే నమస్కారం చేయనివాడికి మూడిందన్నమాట. ఒకనాడు వాడు సీతారాంకు ఎదురుపడ్డాడు. మావాడు వాడిని బేఖాతరుగా చూసి ''జినా బేఖరార్ హై'' అంటూ పాడుకుంటూ వెళ్ళి పోతున్నాడు. పద్మారెడ్డికి కోపం వచ్చి వీడిని నాలుగు బాదాడు. దాంతో వీడు మూడేళ్ళు ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు. ఇంట్లో వాళ్లను కంగారు పడవద్దని వుత్తరం రాసి మూడు నెలల పైన రెండు రోజులు గడిచిన తర్వాత వూళ్ళో కాలు పెట్టాడు. వచ్చీరాంగానే ఒక బాణా కర్ర నా చేతికిచ్చి తన వెనుకనే నడవమన్నాడు. అలాగే వెళుతున్నాం. పద్మారెడ్డి ఎదురుపడ్డాడు. నాకు ఒళ్ళంతా చెమటలు పోసి వణకటం మొదలెట్టింది. వీడు ఏ మాత్రం భయం లేకుండా ''ఆజారే అబ్ మేరా దిల్ పుకారా'' అంటూ గొంతెత్తి పాట మొదలుపెట్టాడు. వీడు నిద్రిస్తున్న సింహాన్ని జూలు పట్టుకుని లాగుతున్నట్లు నా మనోనేత్రం ముందు గోచరించాడు. పద్మారెడ్డి క్రూరంగా చూస్తూ ''ఏంబే ఇంకా బుద్ధిరాలే. దిల్ పుకార్తా హై క్యా'' అంటూ వీడి మెడ పట్టుకున్నాడు. వీడు చేపలా వాడి చేతుల్లోంచి జారి నా దగ్గరున్న బాణా కర్ర అందుకున్నాడు. మెరుపు వేగంతో గాలిలో రెండడుగులు పైకి లేచి కర్ర తిప్పటం మొదలెట్టాడు. అప్పుడు వాడు చూపరులకు కాలుతున్న విష్ణు భూచక్రాల్లా కనిపించాడు. కర్ర గాల్లో తిరుగుతున్న ''కహకహ'' ధ్వని పద్మారెడ్డి వంటిని అనేక భాగాల్లో తాకుతున్న చప్పుడు తప్ప సకల చరాచర ప్రపంచం స్తంభించింది. చాలా మంది గుమ్మాల్లో నిలబడి చోద్యం చూస్తున్నారు. అయిదే అయిదు నిమిషాల్లో వంట్లో అసంఖ్యాకంగా విరిగిన ఎముకల్తో పద్మారెడ్డి స్పృహ తప్పి పడిపోయాడు. వాడు ఆస్పత్రి నుంచి బయటికి రావటానికి జన జీవన స్రవంతిలో కలవడానికి ఆర్నెల్లు పట్టింది. పోలీసులతో తనను రెండు కోడెదూడలు కుమ్మాయని, ఎవరూ కొట్టలేదని చెప్పాడు. ఆ తర్వాత వాడు మాకు ఎక్కడ కనిపించినా నమస్కారం పెట్టేవాడు ''ఇది ఎప్పుడు నేర్చుకున్నావురా'' అంటే ఆ మూడు నెల్లూ మెద్రాసులో సిన్మావాళ్ళకు స్టంట్ నేర్పే ''అమ్ముమణి'' అనేవాడికి శుశ్రూషచేసి నేర్చుకున్నాడట. సీతారాంగాడికి అంత ధైర్యం అంత పట్టుదల.

నేను చెప్పాను ''పంటలు ఫెయిలయితే ఆత్మహత్య వద్దు. నాలుగెకరాలమ్మి హైద్రాబాదులో కొంత జాగా కొనుక్కో సంవత్సరంలోపల అంతకు రెండింతలకు అమ్ముడుపోతుంది. వోపికుంటే మళ్ళీ కొను. మళ్ళీ అమ్ము అలా వాడికి ధైర్యం చెప్పి పంపించాను. ఆర్నెల్ల తర్వాత కనిపించాడు. ఎనిమిది వేళ్ళకు ఎనిమిది వుంగరాలు. మందపాటి బ్రేస్‌లేటు. మెళ్ళో పలుపులాంటి అసలు బంగారపు గొలుసు దానికో నకిలీ పులిగోరు- మనిషి చాలా ఉల్లాసంగానూ, విలాసంగానూ వున్నాడు.

''నాలుగు ఎకరాలు అమ్మి హైద్రాబాదులో పన్నెండొందల గజాల జాగా తీసుకున్నానురా, టైటిలు పక్కా కబ్జాలు లేవు. ఇ.సి తీశానులే ''టోకెన్ ఎడ్వాన్సు ఇచ్చి పేపరు ప్రకటనిచ్చాను. ఎవ్వరి నుంచీ ఆబ్జెక్సన్స్ లేవు. పాపం అమ్మినాయన చాలా మంచాయనలే. ఆ పక్క ఖాళీభూమి కూడా నన్నే అమ్మిపెట్టమని నాకు రిజిష్టర్డ్ జి.పి.ఎ అంటే పవర్‌పట్టా ఇచ్చాడన్నమాట. దానికిగాను వాడికి ఓ రెండు లక్షలు హైద్రాబాదులోనే అప్పు తెచ్చి వాడికిచ్చాను. సంసారం హైద్రాబాదుకు మార్చాను. అడపాదడపా ఇంటి ఖర్చులకు రోగాలకూ నొప్పులకు అప్పుచేయాల్సి వస్తోందిరా. అయితే ఎర్రబెల్లి సోమయ్యగారని ఈ రియల్ ఎస్టేటులో మాంఛి చేయిలే. అతను మనకు చేదోడువాదోడుగా వుంటూ అప్పులిస్తూ సలహాలిస్తూ వున్నాడులే. అంతా భగవల్లీల. నీలాంటి మిత్రుల సహృదయత 2003నాటికి మన భూమి కనీసం ఆరుకోట్లు పలుకుతుంది. కడహీనం అయిదు కోట్లేసుకో'' అంటూ చెప్పుకొచ్చాడు. ఆ రాత్రి తెల్లారిందాకా రియల్ ఎస్టేటు ఆనుపానులూ, ఎవరెలా కోటీశ్వరులయిందీ ఏకరువు పెట్టాడు. తెల్లారి వెళ్ళిపోయాడు.

## 2007

ఆదివారం పొద్దున్నే మా ఇంటి ముందు ఆటో ఆగింది. ఒక అడ్డ పంచె, అర చేతుల చొక్కా, నలుపూ తెలుపులు కలగలసిన జుట్టూ, విభూతి పిండి కట్లుకల ఒకాయన దిగాడు. లూజు జుట్టుముడి, తడి ఆరి ఆరని జుట్టు విభూతి పిండికట్లు కల ఒకామె, ఆయన భార్య కాబోలు దిగింది. వాళ్ళ వెంట చిన్న లుంగీ కుర్రోడు, బాల మురుగన్‌లాగున్నోడు కూడా దిగాడు. నా నేమ్‌ప్లేటు చూసి సంతోషంగా ''వా ఇదుదా రాంబాబు వీడు'' అంటూ



మగాయన తమలపాకులు కాలువలోకి వుమ్మేసి సకుటుంబంగా మా ఇంట్లోకి వచ్చేశాడు. నా చేతులు దొరక బుచ్చుకుని ''వణక్కం'' నాన్ ఉంగ శిడమ్ 'పేసనమ్'' అన్నాడు. నాకు తమిళం ఏ మాత్రం రాదని ఏమాత్రం దాపరికం లేకుండా వున్నమాట వున్నట్లు చెప్పాను. ''ఛ్చొ-ఛ్చొ-ఛ్చొ రాంబాబూ నువు మమ్ముకాపాత్తూ నీవు మా పాలిటి 'పళని కడవుళ్'వి ''అది దా నా బెళ్ళామ్మ. అవన్ నా బిడ్డడు మా లక్కు నల్లాగుండి తమరు ఇంటికాడ ఇరుక్కిరార్'' అంటూ పళ్లికిలించాడు. ఏడ్చావులే అని మనసులో అనుకున్నాను. ఒక్క ముక్కా అర్థం కావటంలేదు. ఇంతలో వాళ్ళావిడ పిల్లాడిని చూపిస్తూ ''ఇవన్ వొంబోదు దినాలై కుళిక్కుం ఇళ్లే అణ్ణా కుళిక్కం అరై ఏడ'' అడిగింది. వాళ్ళభాష అర్థంకాక నాకు ఏడుపొచ్చేస్తున్నది. బల వంతంగా కన్నీళ్ళు ఆపుకుంటున్నాను. మొగాయన కొంచెం మెల్లైన అర్థమయ్యే భాషలో చెప్పాడు. పిల్లాడికి తొమ్మిది రోజులుగా స్నానం లేదట. బాత్ రూము చూపించమంటున్నది. ముక్కూ, నోరూ చెవులు మూసుకుని బాత్ రూము చూపించాను. ''అదేమాదిరి కక్కూస్ కూడా చూపించుమి'' అందావిడ! ఆదేశం తు.చ? తప్పకపాటించాను. ఆయన మళ్ళీ మొదలెట్టాడు. ''నా ఎనక్కు మారైవి నామంబొచ్చి మీనం బాళ్ హైద్రాబేడులో ఒకజిన్న హోటలు రన్ చేస్తుంటిమి. ఒక నన్‌బన్‌ని నిండా నమ్మినాను. కానీ వాడే నాగపాంబై కర్సిపూడ్చి నాడు. కత సురుక్కుంగ సెబుతా నాగపాంబ నన్ బన్ సేయబట్టి వెరిశిప్పొ పోనాది. మమ్మల్ని నీ విరుందాళి అనుకుంటావో లేక అడిమ్మై అనుకుం టావో అదిదా నీ ఇష్టమప్పా. నేను నిండా తురవినై పోయినాను. మాకు మీవింటిలో టెన్‌డేస్ తిండిపె ట్టుమి. అదర్‌వైజ్ ''మలర్ అమ్మినకాడ విరగు అమ్ముటం'' ఎట్లా పాసిబులప్పా అంతా కట్ట కట్టు కుని కుడికాడికి బోవాల్సిందే'' అంటూ దుఃఖించ సాగాడు. ఏడుపుఆపి అర్థమయ్యేలా చెప్పకుంటే చెప్పుతోకొడతా నా కొడకా అంటూ చెప్పందుకు న్నాను. ఆవిడ పిల్లాడి తలతుడుస్తూ ''మురుగా మురుగా అణ్ణగారి కై కి ఎలుంబు లేదని జనం బులు చెప్పుకుంటారే ఆయన షెల్లరిస్తే తను అలు వలగ నుంచి రాక తలికే నాన్ అరిసి తడిపి సమ్మై యిల్ సేయనా? నా కరుత్తు ప్రకారం ఆయన అర క్కన్ కాడు'' అంది. చెప్పుతో మగవాడి చెంప ఛెళ్ళు మనిపించి ''ఏమిటి ఆమె నన్నుగానీ నీ భాషలో తిడుతోందా? ఉన్నమాట చెప్పక పోయావో నీ తాటవలుస్తాను'' అని బెదిరించాను. వాడు లొంగ కపోగా ''తిట్లు కావు నువు ఆఫీసు నుంచి వచ్చే తలికి బియ్యం తడిపి వంట వండుతా నంటున్నది'' అన్నాడు. నాకు నమ్మకం కలగక మరో రెండు దెబ్బలు వేశాను. వాడు ''అమ్మో'' అని అరిచి ''ఆగరా నీ దండంబెడతా, నును సీతారాంని ఈమె నాభార్య మీనాక్షి వాడు నాపిల్లడు'' అంటూ తల దులుపుకున్నాడు. ఇంత సుద్దపొడి ఫ్యాన్‌గాలిలో పైకి లేచి రూమంతా కమ్ముకుంది. వాడి జుట్టు మామూలుగా నల్లగానే వుంది. ''ఇదేం వేషంరా'' అన్నాను. ''మరేం చేయమం టావ్ హైద్రాబాద్ అప్పు లోళ్ళు రౌడీలను బెట్టి వసూ ళ్ళకు తగులుకుంటే ఇలా మారువేషంలో నీ దగ్గర కొచ్చామన్నమాట. వేషం కుదిరిందా? వేషం ఎట్లా చస్తే ఏంలే నా తమిళం బాగుందా?'' నా మెచ్చు కోలు కోసం ఆశగా చూస్తూ అడిగాడు ''అసలు అంత తమిళం ఎలా వచ్చిందిరా?''

''అదే మరి. భాషలు కష్ట పడి నేర్చుకోవాలి నాకూ మన మాజీ ప్రధాని పి.వి గారికి చాలా భాషలొచ్చులే. అసలు ఎన్నివచ్చో - అమ్మో - నాకే గుర్తులేదు. నన్నూ పి.వీగారిని కళ్ళారా చూడగ లిగిన నువ్వెంత పుణ్యాత్ముడి విరా! నీ పూర్వజన్మ సుకృ తం సర్లే ఇంకో పది తమిళప దాలు చెప్పనా'' ఉత్సా హంగా అడిగాను. వద్దని వారిస్తూ వాడి దుస్థితికి కారణం తెలుగులో చెప్పమ న్నాను. కాస్సేపు ఏడ్చి తర్వాత'' రియల్ ఎస్టే టులో నష్టంరా పదిలక్షలు పెట్టి 1200గజాలు కొన్నానా! కోటిరూపాయల బేరంవస్తే ఎర్రబెల్లి సోమయ్యగాడు'' వద్దన్నా! ఆర్నెల్లు ఆగితే రెండు కోట్లు వస్తయి'' అన్నాడు. వాడి మాటకు విలువి చ్చాను. మరో మూడు నెల్లకు మూడు కోట్లు ఇస్తా మని పార్టీలొస్తే వద్దన్నా వచ్చే సమత్సరానికి ఆరు కోట్లు వచ్చుద్ది'' అన్నాడు. వాడి మాటకు మళ్ళీ విలువిచ్చాను. అయితే తెలంగాణా ఏర్పడిపోతుం దని పుకార్లు వ్యాపించడంతో, ఆ వాదం బలం పుంజుకోవడంతో భూములరేట్లు ఆసాంతం పడిపో యాయి. రియల్ ఎస్టేటు మార్కెట్ లక్షలకొదిలే యన్నా నేను వాల్చుకుంటానన్నాడు. వాడిపీక పిసుకుదామనుకున్నాను. నా రెండు చేతులు కలి పినా వాడి పీక చుట్టుకొలతకు సమానం కావు. ఇన్నాళ్ళూ ఈ భూమి చూపెడుతూ మనం తెచ్చిన అప్పుల తాలూకు రుణదాతలు ఏ మాత్రం మర్యాద లేకుండా వేళాపాళా లేకుండా వసూళ్ళకు తగులుకున్నారు. అందుకే ఈ వేషం. సోమయ్య ''నన్‌బన్'' కాదురా ''నాగపాంబు'' అన్నాడు. ''ఒహో స్నేహితుడు కాదు నాగుపామని ఇందాకటి అన్న మాటల అర్థం బోధపడింది. పైగా ''వాడు మనిషి కాదురా, అరక్కన్'' కసిగా అన్నాడు. ''అర క్కన్ అంటే'' ''రాక్షసుడు'' ఠకీమని జవాబు చెప్పాడు. అవునోకాదో నాకు తెలియదు. వాడేం


"సప్తపదుల సంధానంలో
మూడు పదుల అనుభవ-శాలి... కాకతీయ"

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999



FREE online registration & Free search

www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | నెల్లూరు | 098481 97222 |
| కూకట్‌పల్లి | 093913 11444 | తిరుపతి | 098485 35378 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | కర్నూల్ | 093900 33815 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | సేలం | 093855 99066 |
| తెనాలి | 098480 31931 | మధురై | 093603 35233 |
| విశాఖపట్నం | 098481 63833 | వెల్లూర్ | 093449 94400 |
| రాజమండ్రి | 098485 35377 | తిరుచి | 098428 01111 |
| కాకినాడ | 098483 37378 | పాండిచ్చేరి | 098421 27777 |
| ఖమ్మం | 093470 59988 | ఈరోడ్ | 093855 99011 |
| ఒంగోలు | 098487 11223 | అనంతపూర్ | 093460 09348 |

చెన్నై (అన్నానగర్), (చెన్నై) పోరూర్, (చెన్నై) తాంబరం, జయానగర్, మైసూరు, కోయంబత్తూరు


చెప్పినా నమ్మాల్సిన పరిస్థితి నాది. చుట్టుప్రక్కల ఎవరూ తమిళం వచ్చిన వాళ్ళు లేరాయె. పది రోజు లుండి భార్యాపిల్లడితో సహా బయలుదేరి ''మరిపి డియం సందిప్పోం'' అంటూ చేయి కలిపాడు. అంటే ఏమిట్రా అంటే ''మళ్ళీ కలుద్దాం'' అని అర్థం అన్నాడు. వాడిని కిళక్కుం పొగురైల్ ఎక్కించి ''ఉలగంచ్రుత్రియ రా రా వాలి బాన్'' అని దీవిం చాను. ఆ తర్వాత వాడు మెడ్రాసు చేరి ఒక చిన్న హోటలులో సర్వరుగా అజ్ఞాత వాసం చేస్తూ పొట్ట పోషించుకుంటున్నాడు. మధ్య మధ్య ఫోన్ చేసే వాడు. బహుశా కాయిన్‌బాక్సు నుంచీ కాబోలు. నా మొబైలు మీద డిఫరెంటు నెంబర్లు కనిపించేవి.

## 2008

ఒక ఆదివారంనాడు చీకటి పడింతర్వాత మా ఇంటి ముందు ఒక ఆటో ఆగింది. దాంట్లోంచి ఒంటి మీద శుభ్రమైన బట్టలతో కళ్ళకు రాత్రయినా నల్ల కళ్ళజోడుతో సీతారాం దిగాడు. వాడివెంట నలుగురు జమా జెట్టీలు దిగి పెద్ద సామాన్లపెట్టె, బేగు మోసుకొని ఇంట్లోకి వచ్చారు. పలకరింపులు లేకుండా సీరియస్సుగా నట్టింట్లో కూర్చుని సామాన్లు బయటకు తీశారు. సీతారాం స్విమ్మింగు సూట్ వేసుకుని ఒక హెల్మెటు లాంటిది తలకు తగి లించుకున్నాడు. వాడి కళ్ళు మిలమిలా మెరుస్తు న్నాయి. హెల్మెటుకున్న స్విచ్చి నొక్కగానే ప్రకాశవం తమైన ఫ్లాష్‌లైటు వెలిగింది. చిన్న రోకలి బండలాం

టిది. భుజాన వేసుకొని, దాని తాలూకు గొట్టం ముక్కుకు తగిలించుకున్నాడు. అది ఆక్సీజన్ సిలిండరని నాకర్థమయింది. మిగతావాళ్ళు ఒకడు స్టీల్ గడ్డపార, ఒక పార, ఒక షోవెల్, ఒక పాకుడు పార లాంటి భయంకరమైన వస్తువులు బయటికి తీశారు. బ్రతుకు తెరువు కోసం సీతారాం ఒక బందిపోటు దొంగల ముఠా ఏర్పాటు చేసుకున్నాడని నిర్ధారించుకున్నాను. ఇంత బతుకు బతికి ఇంటెన కాల చచ్చినట్లు వాడికిదేం బుద్ధని వాపోయాను. వచ్చినవాళ్ళు మటుకు వాళ్ళ వాళ్ళ వస్తువులను శుభ్రం చేసుకుంటున్నారు. ఒక పెద్ద నైలాన్ తాడు చుట్ట కూడా తీశారు అన్నీ పరీక్షించుకొని సంతృప్తి పడ్డ తర్వాత సీతారాం అడిగాడు. ''ఒరేయి రాంబాబూ ఈ భూమండల వుపరితలం మీద సుమారుగా ఎంత పరిమాణంలో బంగారం వుంటుందిరా?'' చాలా తాపీగా అనుభవజ్ఞుడైన బందిపోటులా అడిగాడు. ఈ వృత్తిలో ఈ సరికే పండిపోయినట్లు కనిపించాడు. ఒంట్లోని కంపరాన్ని అణుచుకుంటూ పైకి బింకంగా జవాబిచ్చాను. భూమండలం సంగతి నాకు తెలియదు. కానీ నా ఇంట్లో మా కుటుంబానికి సుమారు పదితులాలు వుంటుంది. అందులో సగం బ్యాంకు లాకర్లల్లోనూ మిగతా సగం మా యావిడ ఒంటి మీద వుంది ఆవిడ వూళ్ళోలేదని నీల్గుతున్నావేమో! ఉంకో పదినిమిషాల్లో ఆవిడ వస్తుంది. ఆవిడ వచ్చిందో నీపని దెబ్బకు ఠా దొంగల ముఠా'' అని బెదిరించి చూశాను ఒకసారి వంద తుపాకుల పెట్టని చెబుతూ ఓరకంట చూశాను.

''దొంగల ముఠానా ఎక్కడ?'' విస్మయంగా అడిగాడు.

''మరి నీ ముఠాను ఏమంటారు? ప్రాణ స్నేహితుడివైన నా ఇల్లే దోస్తావురా? అప్రాచ్యుడా నువ్వు తమిళుడి వేషంలో వచ్చినా ఆతిథ్యం ఇచ్చాకదరా ప్రాంతీయ భాషాల భేదాలు చూపించావా?'' అక్కసుగా అడిగాను.

''ఛ అలా అపార్థం చేసుకుంటావేమిట్రా సంగతంతా విను. నేను మళ్ళీ హైదరాబాద్ వెళ్ళాను. ఇప్పుడు భూముల అమ్మకం బాధ్యత ప్రభుత్వమే చేపట్టింది. నా భూమి నాకమ్మినవాడి భూమిలో సీలింగులో సర్ప్లస్ భూమట ప్రభుత్వం అది అమ్మటానికి కొనడానికి వీల్లేదని పట్టుపట్టింది. ఒకవేళ నాది నాకు రావాలంటే ఒక కోటీ యాభైలక్షలిచ్చి ప్రభుత్వం వారి నుంచి విడిపించుకోవాలట ఆ తర్వాత క్లియరెన్సుపొంది నేనెవరికైనా అమ్ముకోవచ్చుట. ఇంక నేనేం చేయాలో నువ్వే చెప్పు'' చెవులప్పగించి వాడి దీన గాథ వింటున్నాను. వాడంతటి ధైర్యశాలి భోరుమని ఏడ్వసాగాడు.

''ఇప్పుడక్కడ ఖాళీ భూమి లేదురా చాలా మంది కొనేసుకున్నారు. ఒక్కో భూమి కనీసం వంద చేతులు మారి వుంటుంది. భూముల మీద హక్కుల్లేని కొందరు కోట్లు సంపాదించారు. నా లాంటి దీనుల హీనుల భూమిని ప్రభుత్వం లాక్కొంటున్నది. నీ వస్తువునే నీ నుంచి లాక్కొని నీకే అమ్ముతానంటే ఎంత బాధో అనుభవిస్తే తెలుస్తుంది'' మళ్ళీ ఏడుపు మొదలెట్టాడు. ఎలాగోలా సముదాయించి ''మరి ఈ వేషమేమిటి? ఈ వస్తు సముదాయమేమిటి'' కథా కమామిషు సవిస్తరంగా చెప్పమని ఆదేశించాను.

వాడు ఉత్సాహం పుంజుకున్నాడు. ''అందుకే ఈ భూమండలం మీద బంగారం అందాజా ఎంతుంటుందిరా అనడిగాను నిర్వియేష్ చంద్రముఖర్జీ గారని ఒక జ్యోతిష్య సామ్రాట్ వున్నారు. వారు హిమాలయాల్లో అంటే ఎవరెస్టు శిఖరం మీద అయిదేళ్ళు తపస్సు చేశారట. టెన్సింగ్ నార్కే హిల్లరీలు వచ్చి జెండా పాతడం కళ్ళారా చూశారట. కానీ పిచ్చివాళ్ళు. వాళ్ళ ఆనందం వాళ్ళకుండనీ అని పలుకరించలేదట. ఆయన హిమాలయాలు దిగి అడవుల్లో అరణ్యేర్ దిన్ రాత్రీ తిరుగుతూ పాంచాలీలు పాడుతూ కాపురుష్-ఓ-మహాపురుష్ ''అంటూ బెంగాలీలో ఆర్తనాదాలు చేసుకుంటూ తిరుగుతుంటే భృగు మహర్షి ప్రత్యక్షమయ్యాడట. ఇదేమిట్రా దేముడా నీకోసం తపస్సు చేస్తుంటే ఈ గడ్డం రూపధారివై ప్రత్యక్షమయ్యావా? ''అంటూ కాళ్ళు పట్టుకోబోతుంటే భృగు మహర్షి తన పేరూ, చిరునామా చెప్పాడట. ''భృగుహూ'' అంటూ మళ్ళా కాళ్ళమీద పడుతుంటే వారించి అణిమాద్యష్ట సిద్ధులూ ప్రసాదించి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళమన్నారట. వారు మన సంప్రదాయిక జ్యోతిష శాస్త్రానికి, చైనీస్ టారట్టు శాస్త్రాన్ని అన్వయించి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తగు మాత్రంలో, సంఖ్యాశాస్త్రం తగు మాత్రంలో మిళాయించి మనం ఏ పనిచేస్తే బాగుపడతామో చెబుతారు. వూరికే కాదు సుమా ఫీజు పుచ్చుకొనే. ఆ రోజుల్లో నా ఎనిమిది వేళ్ళకు రత్నఖచిత అంగుళీయాలు వుండేవే. వారు సెలవిస్తే కొనుక్కున్నవే. రియల్ ఎస్టేటు రంగంలో నీలాంటివాడు మరొకడు ఉండడు పో'' అని ఆశీర్వదించారు. పైగా ఈ ఉంగరాలు నాకు భవిష్యత్తు ప్రసాదిస్తాయన్నారు''

''మరి అలా జరగలేదుగా''

''ఎందుకు జరగలేదు? నా అంత దివాలా తీసినవాడు నాలాటివాడు మరొకడుండడు. అలాగే బంగారం ధర పెరిగిన తర్వాత అవి అమ్మితేనే ఈ సామాను వచ్చిందిరా, మనం నమ్మాలేగాని మహర్షులు చెప్పేదాంట్లో చాలా సత్యముంటుందిరా'' అర్ధ నిమీలిత నేత్రాలాతో చెప్పాడు.

''మరి ఈ సామానంతా ఎందుకు?''

''అదా ఇప్పుడు కొనడానికి అమ్మడానికి భూముల్లేవుగా, 'సెజ్‌లకూ, విమానాశ్రయాలకు, విదేశీ కంపెనీలకు, పోర్టులకు, చేపల చెరువులకు ఇలా ఎవరిక్కావల్సినంత వాళ్ళు తీసేసుకున్నారు. మరి రియల్ ఎస్టేటు వ్యాపారం ఆగిపోయినట్లేగా అందుకే నేనీ పని మొదలెట్టాను''

''అర్ధం అయ్యేలా చెప్పరా మా బాబువి కదా అలాగే ఆ వేషం విప్పేయరా గుండెలదిరిపోతున్నాయి''

''ముఖర్జీ మహర్షుల ప్రవచనం ఏమిటంటే భూమి పైన ఎంత బంగారంవుందో దాని గర్భంలో అంతకు నాలుగురెట్లు గుప్త నిధుల రూపంలో వుంది. సరైన స్థలాన్ని గుర్తించి తవ్వకం సాగించటం మన కర్తవ్యమట. ఈ పవిత్ర కార్యానికి ఆయన అన్‌రియల్ ఎస్టేటు అని పేరు పెట్టారు. క్రీ.పూ. నుంచి క్రీ.శ. 2008 దాకా ఇలా బంగారం, నగలు, రత్నాలు, నగదు భూమిలో పాతిపెట్టే



## నమితకు అభిమానుల్తో తంటా

నమితకు ఇటీవల ఒక భయానక అనుభవం ఎదురైంది. ఆమె నటిస్తున్న 'జగన్మోహిని' చిత్రం షూటింగ్ కొన్ని రోజుల క్రితం రామేశ్వరంలో జరిగింది. సముద్రం ఒడ్డున ఓ పాటను చిత్రీకరించిన తరువాత షూటింగ్ ముగించారు. తర్వాత నమిత తన వేన్ వైపు వెళుతుంటే అక్కడే వేచి చూస్తున్న కొందరు స్థానిక అభిమానులు ఆమె వైపుగా దూసుకువచ్చారు. అసలే కురచ దుస్తుల్లో ఉన్న ఆమె ఏమీ పాలుపోక వెంటనే వేన్‌లోకి దూసుకు వెళ్ళి తలుపేసుకుంది. వాళ్ళు తలుపు బాదడం మొదలు పెట్టారట. వెంటనే ఆమె లోపల్నించి చుట్టు ప్రక్కల ఉన్న షూటింగ్ సిబ్బందికి ఫోన్ చేస్తే, వాళ్ళు వచ్చి రక్షించాల్సి వచ్చిందట. ఇటీవల నమితకు తమిళనాడులో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఒక సినిమాలో ఆమె కేవలం ఐటమ్ సాంగ్‌లో మాత్రమే నర్తించినా, థియేటర్ల ముందు హీరో కటౌట్ల కంటే ఆమె కటౌట్లే పెద్దవి పెడుతున్నారట!

వాళ్ళు పెడుతునే వున్నారట. బహమనీలు, తానీ షాలు, అసఫ్ జాహీలు, పల్లవులు, చాళుక్యులు, పులకేశులు ఇంకా ఎంతో మంది దాచి వుంచింది. మన భావి తరానికోసమేనట.'' అలుపు తీసుకోవటం కోసం ఆగాడు.

పిచ్చివాడికి వుందా ఆ మహా మునికి వుందా అని విచికిత్సలో పడ్డాను. వాడు కార్య రంగంలో దిగాడు మా వూరి శివుడి గుట్ట మీద లోతైన కోనేరు వుంది. కోనేరు పైభాగం నుంచి నీటిఉపరితలం వరకే ఒక తాడి ప్రమాణం వుంటుంది. కోనేటి లోతు శివుడికే ఎరుక. ఇంత వరకూ దాని అంచువరకూ వెళ్ళి తొంగిచూసినవాడు లేడు. ఏటవాలుగా వున్న ఒక వైపున కోనేరు వుంది. ఆ కోనేటి అంచు వరకూ వెళ్ళటం కష్టం. గజం దూరం నుంచే కాళ్ళు వణికి జారి దాంట్లో పడిపోతారు. తర్వాత శివ సాయిజ్యం పొందుతారు. ఆ కోనేటిలో బస్తాల కొద్దీ బంగారం వుందని సీతారాం ఉవాచ. దాన్ని వెలికి తీయటానికి ఈ పటాటోపం.

ఆనాడు ఆదివారం అమావాస్య అర్ధరాత్రి సీతారాం దాంట్లో దిగి వెతుకుతాట్ట. వాడి ఫాలోయర్స్ వాడి నడుముకు నైలాన్ తాడు కట్టి ఒక కొస బలమయిన చెట్టుకు కడతారట. వాడి హెల్మెటుకున్న సెర్చ్ లైటు సహాయంతో వాడు నీటిఅడుగున చేపలా ఈదుతూ అన్నీ కనిపెట్టేసిం తర్వాత బయటకు లాగుతారట. స్పేర్ ఆక్సిజన్ సిలిండర్లు రెండున్నాయట.

ఆ రాత్రి ఆపరేషన్ గోల్డ్‌రష్ మొదలైంది. తెల్లారి మా పాల మనిషి చెప్పింది. గుట్ట మీద కోనేట్లో బంగారం వెతుకుతున్నవాడినీ, ముఠాను పోలీసులు పట్టుకుని ఠాణాలో పెట్టారట. వీడు మనింట్లోంచి బయటకు పోవటం ఎవరైనా చూశారేమోనని నా గుండెలు పీచు పీచుమన్నాయి. అందరూ వెళుతుంటే నేనూ పోలీసు స్టేషన్‌కు వెళ్ళాను. ఇంటరాగేషను ముగిసినట్లుంది. మా వాడిని మీడియాకు ప్రదర్శించారు. నల్ల ముసుగు బదులు వాడి మాస్కు వాడికి వుండనిచ్చారు.

ఛానెల్ నూట పదకొండు వాళ్ళ గొట్టం పట్టుకుని మావాడు ఆవేశ పూరిత ప్రసంగం చేస్తున్నాడు. ''చాళుక్యులు బాదామి చాళుక్యులు, పల్లవులు పులకేశుల వగైరా రాజ వంశీకులు భూమిలో దాచిన సంపద యావత్ జాతిది. దాన్ని వెతికి తీయటం మన కర్తవ్యం. నాకు కోనేటి అడుగున అనేక మానవ కంకాళాలు కనిపించినై ఎంతమంది ఈ గుప్త నిధులను వెదికి వెలికి తీసే పవిత్ర బృహత్తర కార్యంలో అసువులు బాశారో--వాళ్ళందరికీ ఆ నీటి అడుగునే అశ్రు తర్పణం వదిలాను. మొత్తం అరవైయ్యారు సారికలు వెదికాను. కంకాళాల వేళ్ళకు వుండే ఆరు బంగారు వుంగరాలు లూజయి వాటి క్రిందనే పడి వున్నాయి. అవి తీసుకుని బయటికి వచ్చేసరికి ఈ పోలీసు అధికారి తన సిబ్బందితో నన్నూ నా ముఠాను బంధించాడు. పవిత్ర కార్యం గురించి ఎంత చెప్పినా చెవిటివాని ముందు శంఖం వూదిన చందమయ్యింది''

''నీకు దొరికినవి మూడే వుంగరాలు. ఆరంటాంవేం?'' పోలీసు గద్దించాడు.

''సత్యాన్ని మరుగుపర్చకూడదు. నాకు దొరికినవి ఆరు. బహుశా అవిషట్చక్రవర్తులవి కూడా కావచ్చు. వాటి సంగతి వదిలేయండి. మీడియా సోదరుల్లారా! ప్రభుత్వానికి ఇది నా బహిరంగ విజ్ఞప్తి. లోక కళ్యాణం కోసం శ్రమించే నాలాంటి వారిని ట్రెజర్ అండ్ ట్రోప్ చట్టం, ఫలానా శిక్షా స్మృతి అనే చట్టాలను అడ్డుపెట్టుకుని మా ప్రయత్నాలకు ఆనకట్ట కట్టకండి. ఎంతో కొంత రుసుము వసూలు చేసి నా లాంటి దేశభక్తి పూరిత ఔత్సాహికులకు ప్రోత్సాహపూర్వకంగా లైసెన్సులు ఇవ్వండి. దొరికిందాంట్లో ప్రభుత్వానికెంత వాటా కావాలో నిర్భయంగా నిష్పత్తీకరించండి. ప్రస్తుతం మనకు మన జాతికి ఇది ఎంతో అవసరం. ప్రపంచబ్యాంకు అప్పు తీర్చేయవచ్చు. డాలర్ ఆధిపత్యానికి అడ్డుకట్ట కట్టగలరు. తృణమో పణమోపెట్టి పల్లెలనూ బాగు చేయొచ్చు. భూమి మీద అమ్మకానికి ఏమీ మిగల్లేదు. అమెరికాలో సబ్‌ప్రైమ్‌తో ఇక మనకు సంబంధం వుండదు. కాబట్టి ఈ ''అన్ రియల్ ఎస్టేటు'' రంగంలో తామే తమ కాంట్రాక్టర్ల ద్వారా దిగండి ఫర్వాలేదు. కానీ అమూల్య సంపాదనను మట్టిపాలు కానీయకండి'' ఉద్వేగంతో ప్రసంగించి రాత్రంతా నిద్రలేమి కారణంగా స్పృహకోల్పోయాడు.

✧

## మనమీదేనత్రోయ్...

